ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 152 బుధవారం 4-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## హౌసింగ్ బోర్డు స్థలాల వేలం

### హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఉన్నవన్నీ రూ.500-600 కోట్ల ఆదాయం అంచనా

**హైదరాబాద్, జూన్ 3:** రాష్ట్ర హౌసింగ్ బోర్డు పరిధిలో ఉన్న ఓపెన్ ప్లాట్లను వేలం వేయాలని సర్కారు నిర్ణయించింది. దీంతో హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో బోర్డు పరిధిలో ఉన్న ప్లాట్లన్నింటినీ వేలం వేసేందుకు రంగం సిద్ధమైంది. వేలం ద్వారా రూ.500 - 600 కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బోర్డు పరిధిలో ఉన్న ఓపెన్ ప్లాట్ల వివరాలతో ఇప్పటికే నివేదికలను రూపొందించారు. అదే విధంగా ఆయా ప్లాట్ల వేలానికి సంబంధించి కూడా ప్రా?థమికంగా కొన్ని ధరలను నిర్దేశించుకున్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్, కూకట్‌పల్లిలోని ప్లాట్ల వేలానికి ప్రకటనలు ఇవ్వగా, త్వరలో వాటికి వేలం నిర్వహించనున్నారు.

మిగిలిన వాటికి ఈ నెలాఖరులోపు ప్రకటనలు ఇచ్చి.. ఆగస్టు-సెప్టెంబరు నాటికి వేలం ప్రక్రియను ముగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిసింది. కాగా, కూకట్‌పల్లిలో 18 వరకు ప్లాట్లుండగా.. వీటి వేలంతో దాదాపు రూ.150 కోట్ల వరకు ఆదాయం రావచ్చని అంచనా వేస్తున్నారు.

మరోవైపు వికారాబాద్ జిల్లా పరి?ధిలో పరిగి, రంగారెడ్డి జిల్లాలోని గచ్చిబౌలి, లక్ష్మీదేవిపల్లి, రావిర్యాల, గద్వాల, వరంగల్ జిల్లాలో ఉన్న ప్లాట్ల వేలానికి సంబం?ధించి త్వరలోనే ప్రకటనలు ఇచ్చేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

గృహ నిర్మాణ శాఖకు అనుబంధంగా ఉన్న హౌసింగ్ బోర్డు పరిధిలోని ఓపెన్ ప్లాట్లు, రాజీవ్ స్వగృహ పరిధిలో ఉన్న అపార్ట్‌మెంట్లలోని ప్లాట్లు, అసంపూర్తిగా ఉన్న టవర్లు, ఓపెన్ ప్లాట్ల వేలంతో వచ్చే ఆదాయాన్ని ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వినియోగించాలని సర్కారు సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు తెలిసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు దాదాపు రూ.22వేల కోట్ల వరకు అవసరమవుతోందని అంచనా.

# ఉద్యోగుల డిమాండ్లకు పచ్చజెండా

### పెండింగ్ బిల్లుల చెల్లింపునకు గ్రీన్ చానల్ ?

- రేపు క్యాబినెట్ భేటీలో నిర్ణయం!.. ఒక డీఏకు సుముఖం.. రెండో డీఏపై చర్చ
- ఆర్థికేతర అంశాల్లో దాదాపు అన్నిటిపైనా సానుకూలమే
- ఏటా సాధారణ బదిలీలకు సుముఖత.. రైతు భరోసా, రైతుబీమా, బోన్‌సలపై చర్చ
- యువ వికాసంపైనా చర్చించనున్న మంత్రి మండలి
- ఉద్యోగులు, యువత, రైతుల ఆశలన్నీ ఈ భేటీపైనే

**హైదరాబాద్, జూన్ 3:** ఉద్యోగుల డిమాండ్లకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తుందా? పంటలకు పెట్టుబడి సాయం కోసం రైతుభరోసా నిధులు విడుదల చేస్తుందా? యువత స్వయం ఉపాధి కోసం యువ వికాసం దరఖాస్తులను ఖరారు చేస్తుందా? రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న చర్చ ఇది. ఈసారి జరగనున్న క్యాబినెట్ భేటీలో ఈ వర్గాల ఆర్థిక ప్రయోజనాలపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని చెబుతుండడమే ఇందుకు కారణం. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో క్యాబినెట్ భేటీ జరగనుంది. దీంతో రాష్ట్రంలోని ఉద్యోగులు, యువత, రైతాంగం.. తమ ఆశలన్నీ మంత్రివర్గ సమావేశంపైనే పెట్టుకున్నారు. తాము లేవనెత్తిన డిమాండ్లలో ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై క్యాబినెట్‌లో ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉందని ఉద్యోగులు భావిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వానికి, ఉద్యోగ సంఘాలకు మధ్య భేదాభిప్రాయాలు రావడం, సర్కారు వెంటనే అధికారుల కమిటీని ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ కమిటీ ఉద్యోగ సంఘాలతో సమావేశమై వారి డిమాండ్లను, ప్రతిపాదనలను విని మే 31న తన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేసింది. ఆ నివేదికపై క్యాబినెట్‌లో కీలక చర్చ జరగనుంది. కాగా, ఉద్యోగులు కోరుతున్న ఐదు డీఏలలో ఒక డీఏపై ప్రభుత్వం సానుకూలంగా ఉండగా.. రెండో డీఏ ఇచ్చే విషయంపై చర్చ జరగనుంది. దీంతోపాటు పెండింగ్ బిల్లుల చెల్లింపుపై ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నట్లు రూ.11 వేల కోట్లను గ్రీన్ చానల్ ద్వారా ఒక్కో విడతలో ఎంత చెల్లించాలనే దానిపైనా స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. నెలకు రూ.1000 కోట్ల చొప్పున చెల్లిస్తారా? లేక విడతల వారీగా ప్రాధాన్య క్రమంలో చెల్లింపులు ఉంటాయా? అనే అంశాలపై క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇక ఉద్యోగుల సాధారణ బదిలీలు ఏటా చేయడానికి ప్రభుత్వం సుముఖంగానే ఉంది. ఉద్యోగుల ఆర్థికేతర డిమాండ్లలో 44 డిమాండ్లను అధికారుల కమిటీ నివేదికలో ప్రధానంగా ప్రస్తావించగా.. అందులో దాదాపు అన్ని డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పదవీ విరమణ వయసు పెంపు వంటి అంశాలపైనా క్యాబినెట్‌లో చర్చ జరిగే అవకాశం ఉంది. అయితే ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచితే నిరుద్యోగుల్లో ఆందోళన రేకెత్తుతుందని, మరోవైపు పదోన్నతులు అందక నష్టపోయే ఉద్యోగుల్లోనూ అసంతృప్తి పెరుగుతుందనే వాదన కూడా తెరపైకి వచ్చింది. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ఆర్థిక శాఖలో స్పెషల్ సెక్రటరీ క్యాడర్ పోస్టును కొత్తగా మంజూరు చేసే విషయంపైనా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. ఇక ఉద్యోగుల కొత్త ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస) రూపకల్పనపై ప్రభుత్వం వైద్యశాఖ నుంచే లెక్కలు, ఖర్చులు, వివరాలు సేకరించింది. ఇంకా ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపలేదు. %వారి ప్రతిపాదనలేంటో తెలుసుకోలేదు. గతంలో ఉద్యోగ సంఘాలు తమ




కాంట్రిబ్యూషన్ కింద 1 శాతం ఇస్తామని సర్కారుకు లేఖలు రాశాయి. ఈ నేపథ్యంలో దీనిపై క్యాబినెట్‌లో చర్చించి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది.

## నష్టాలు కాదు.. అంతిమ ఫలితమే ముఖ్యం

### మ్యాచ్ గెలవడమే ముఖ్యమైనప్పుడు

### ఎన్ని వికెట్లు పడ్డాయని చూస్తామా: సీడీఎస్ అనిల్ చౌహాన్



**న్యూఢిల్లీ, జూన్ 3 :** తాత్కాలిక నష్టాలనేవి సైన్యంపై ప్రభావం చూపించలేవని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. ఎదురుదెబ్బల కంటే అంతిమంగా ఏం సాధించామనేదే ప్రధానమని ఆయన వ్యాఖ్యానించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో భారత్ కూడా నష్టపోయిందని, కొన్ని వార్ జెట్లను కోల్పోయిందని చౌహాన్ గత వారం సింగపూర్‌లో ప్రకటించారు. ఆయన తీరు సర్వత్రా విమర్శలకు గురవుతోంది. పుణెలోని సావిత్రీబాయి పులే యూనివర్సిటీలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. తనపై వస్తున్న విమర్శలపై స్పందించారు. 'భవిష్యత్తు యుద్ధాలు – యుద్ధ క్షేత్రాలు' అనే అంశంపై ఆయన మాట్లాడుతూ.. పహల్గాం దాడికి ముందు, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలను పంచుకున్నారు. "ఆపరేషన్ సిందూర్ సందర్భంగా మనవైపు జరిగిన నష్టాల గురించి నన్ను అడిగినప్పుడు, అదసలు పెద్ద విషయమే కాదని చెప్పాను. ఫలితమే ముఖ్యం. క్రికెట్‌లో మ్యాచ్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ గెలవాలి అనుకున్నప్పుడు, ఎన్ని వికెట్లు కోల్పోయామనేది అసలు లెక్కలోకి రాదు. ఇన్ని యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి. ఇన్ని రాడార్లు దెబ్బతిన్నాయి అని లెక్కలు తీసి మనం మాట్లాడుకోవచ్చు. కానీ, దానివల్ల ప్రయోజనం ఉండదు." అని అంటున్నప్పుడు ఆయన స్వరం బలహీనపడటం కనిపించింది. 48 గంటల్లో 'భారత్‌ను లొంగదీయడం' లక్ష్యంగా యుద్ధ వ్యూహాలను రచించుకున్న దాయాది దేశం ఎనిమిది గంటల్లోనే దాడులు నిలిపివేసి, చర్చల ప్రతిపాదనను ముందుకు తెచ్చిందని జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు.

## సిందూర్‌పై ప్రత్యేక పార్లమెంట్ నిర్వహించాలి

### ప్రధానికి ఇండియా కూటమి నేతల లేఖ




**న్యూఢిల్లీ, జూన్ 3:** ఆపరేషన్ సిందూర్‌పై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని కోరుతూ ప్రధాని మోదీకి విపక్ష ఇండియా కూటమిలోని 16 పార్టీలు లేఖ రాశాయి. ఈ మేరకు న్యూఢిల్లీలో మంగళవారం ఆ పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి జైరాం రమేష్, దీపేంద్ర హుడా (కాంగ్రెస్), ఓబ్రెయిన్(టీఎంసీ), రాంగోపాల్ యాదవ్(ఎస్పీ), మనోజ్ ఝా (ఆర్జేడీ), సంజయ్ రౌత్ (శివసేన–యూబీటీ) తదితరులు హాజరయ్యారు. మోదీకి రాసిన లేఖపై సంతకాలు చేసినా ఎం.కరుణానిధి జయంతి నేపథ్యంలో డీఎంకే నేతలు ఈ భేటీలో పాల్గొనలేదు. లేఖపై రాహుల్, ప్రియాంక(కాంగ్రెస్), అఖిలేష్(ఎస్పీ), టీఆర్ బాలు(డీఎంకే), అభిషేక్ బెనర్జీ (టీఎంసీ), అరవింద్ సావంత్(శివసేన–యూబీటీ) తోపాటు నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ), సీపీఎం, ఐయూఎంఎల్, సీపీఐ, ఆర్ఎస్పీ, విదుథలాయి చిరుథాయిగల్ కచ్చి(వీసీకే), కేరళ కాంగ్రెస్, ఎండీఎంకే, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీల నేతలు లేఖపై సంతకాలు చేశారని విపక్ష నేతలు చెప్పారు. ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన ఆప్.. మోదీకి విడిగా లేఖ రాస్తామని తెలిపింది. ఇక, శరద్ పవార్ సారధ్యంలోని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సీపీ–ఎసపీ) ఈ భేటీకి గైర్హాజరైంది.

## అమెరికాలో తెలుగు విద్యార్థులకు అండగా ఉంటాం

### పార్టీ తరపున న్యాయ సహాయం అందిస్తాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 3 :** అమెరికా వెళ్లి వివిధ కారణాలతో ఇబ్బందులు పడే తెలుగు విద్యార్థులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. ఎన్నో ఆశలతో ఉన్నతవిద్య కోసం వెళ్లిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపునన్యాయ సహాయం అందిస్తామన్నారు. అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీ(డాలస్) విద్యార్థులతో మంగళవారం జరిగిన ముఖాముఖిలో వారు అడిగిన ప్రశ్నలకు కేటీఆర్ సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగివస్తే ఆ విద్యార్థితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతోందని, ఈ కారణంగానే తాము అండగా నిలవాలని నిర్ణయించుకున్నామన్నారు. విద్యార్థులు అమెరికా చట్టాలు, ఆ సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసలుకోవాలని సూచించారు. లక్ష్యంవైపు సాగే క్రమంలో అవరోధాలు ఎదురైనా నిబద్ధతతో ముందుకు పోవాలన్నారు. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. కష్టపడితేనే కలలు సాకారమవుతాయనేందుకు మాజీ సీఎం కేసీఆర్ జీవితమే సాక్ష్యమన్నారు. అమెరికాలో చదువుకుని భారత్‌కు తిరిగివచ్చాక.. కంపెనీలు ప్రారంభించాలని విద్యార్థులను కోరారు.

# వీళ్ళు కమ్యూనిస్టు ఉద్యోగులు (కేరీరిస్టులు)

- భూతల స్వర్గం సోవియేట్ యూనియన్ బూచిగా చూపేడుతూ కమ్యూనిస్ట్ పార్టీల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు అయ్యారు
- పార్టీ పదవులకే విలువ ఉన్న రోజుల నుండి పీడిత జనం ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే ఎంపీ స్టిక్కర్స్ తో ఊరే గుతున్న కేరీర్, బ్రతుకు దెరువు కమ్యూనిస్టులు కమ్యూనిస్టు పార్టీల్లో సముద్రంలా పెరిగారు, పెరికెడు త్యాగధనులు ఉండి మాత్రం ఏమి చేయగలరు
- రియల్ ఎస్టేట్, షేర్ మార్కెట్ మాయలో పడి చెడిపోయినవాళ్ళు, ఇప్పుడు కమ్యూనిస్ట్ పార్టీ జెండాలకు దిశానిర్దేశం చేసే వాళ్ళు తిరిగి ఆడాప్ట్ అవుతారంటే అనుమానమే...
- అట్లాంటి కమ్యూనిస్టుల నుండి ఇలాంటి కమ్యూనిస్టు లా! అనే రోజులు వచ్చాయి
- ఎకానమిస్ట్ డి. పాపారావు విశ్లేషణ నుండి సేకరణ

ఒకప్పటి కమ్యూనిస్టులు వారి త్యాగాలు, వారి నిబద్ధత,చారిత్రక ఘట్టాలు విన్నప్పుడు రోమాంచితంగా ఉంటది. అప్పటి కమ్యూనిస్టులకు ఇప్పటి కమ్యూనిస్టులకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. పుచ్చలపెల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు లాంటి ఓ 20మంది ఈనేలపై నడ యాడారు,వ్యక్తి గత జీవితాలు త్యజించారు. ప్రాణాలు పణంగా పెట్టారు, సిద్ధాంతానికి కట్టుబడి అప్పటి భూస్వామ్య, పెట్టుబడిదారి విధానానికి ఎదురొడ్డారు.ఎర్ర జెండా నుండి ఎమ్మెల్యే ఎంపీ లుగా పీడితజనం ఓట్లతో గెలిచారు. పార్టీ పదవులకే విలువ ఉన్న రోజులనుండి మాజీ ఎమ్మెల్యే ఎంపీ స్టిక్కర్స్ తో సరిపెట్టుకున్న స్థితికి నెట్టి వేసుకున్నస్థితిలో ఉన్నారు..అప్పటి ఘనమైన కమ్యూనిస్టులుగా, త్యాగ ధనులు గా చెప్పుకో బడుతున్న వారసులు ఇప్పుడు పెట్టుబడి దారులుగా రియల్, షేర్ మార్కెట్ రంగాలలో అగ్రజులుగా కూడా ఉన్నారు కమ్యూనిస్టుల చరిత్రల్లోకి వెళితే తాతలు నేతులు తాగారు అన్నట్లు గానే ఉంటుంది"

మిగతా 4లో...



వి, అయోధ్య రామయ్య
ఎడిటర్
వాస్తవమే గమ్యం!గమనం!!

# 2001-2002 సంవత్సర పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## దంతాలపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణు మాధవరెడ్డి



**తొలి సమయం దంతాలపల్లి జూన్ 3**

దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2001-2002 సంవత్సర బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగినది. అక్షరాలు నేర్పిన పాఠశాలలు పూర్వ విద్యార్థులకు మధురమైన జ్ఞాపకాలుగా ఉంటాయని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాడు 2001- 02 సంవత్సరంలో ఇదే పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి,నేడు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డామని కొందరు ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉన్నామన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి పాఠశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఉపాధ్యాయ బృందం మొత్తం రావడం ఆనందంగా ఉందని అన్నారు.ఉపాధ్యాయులతో అనుబంధం, స్నేహితులతో చేసిన అల్లరి,తరగతి గదిలో పొందిన జ్ఞానం,పాఠశాలలోని అనుభవాలను ఒక్కొక్కటి గుర్తు చేసుకున్నారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆడి పాడి సందడి చేశారు.పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మధురమైన జ్ఞాపకాలు మది నిండా నింపుకొని వాళ్ళ సంతోషాలతో ఆనంద బాష్పాలతో సంతోష పడ్డారు.కార్యక్రమ నిర్వహణను ఘనంగా విజయవంతం చేయడానికి పాటు పడిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయ బృందం సన్మానించింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ రెడ్డి,ఉపాధ్యాయులుకృష్ణారెడ్డి, రామయ్య, అంతిరెడ్డి,సుధాకర్, శర్మ,ప్రకాశ్ నరసింహారెడ్డి, అట్టెండర్ జానీ,పూర్వ విద్యార్థులు మండలకేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రాజేష్,స్వప్న,లీలావతి, సరిత,సబిత,ఎర్రం శంకర్,సుజాత,మైనావతి, రాణి,శోభ,ఉదయ శ్రీ,మమత,శైలజ, పద్మ,దాసరి వెంకటేశ్వర్లు,కొత్త వి,యుగేందర్ ,హేమ్లా,రాజు, ఉపేందర్ ,బాలకృష్ణ, నజీమ,రాపాక చందర్,మేకల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్‌కు బొకే అందించిన టియన్‌జి ఓ ఓ ఎస్

జిల్లా కేంద్రానికి మునిసిపల్ కమిషనర్ రావడం శుభసూచకం అని పి ఎన్ జి ఓ ఓ ఎస్ జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు ఇటీవల జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ గా విచ్చేసిన టి. రాజేశ్వర్ ను, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వడ్డబోయిన శ్రీనివాస్ కలిసి బొకే ఇచ్చి శాలువా తో సత్కరించారు. టీ.ఎన్. జి. ఓ. ఓ. యస్. జిల్లా సంఘం ముద్రించిన డైరీ ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రానికి మున్సిపల్ కమిషనర్ గా రావటం సంతోషమని అన్నారు భవిష్యత్తులో ఉద్యోగుల శ్రేయస్సుకోసం తమకు సాహయ -సహకారాలు అందించాలని, తమ ఉద్యోగుల వైపు నుండి మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ఉద్యోగుల కష్టనష్టాలను ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించాలని కోరారుఈ కార్యక్రమంలో శ్రీనివాస్ వెంట, తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు రమేష్, మున్సిపల్ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు చింతల శ్రీనివాస్, లింగాల కుమార్, ఆకుల కిషోర్ కుమార్, రామంచ సుధాకర్, కాంపెల్లి శ్రీనివాస్, రాజు, వెంకట నర్సు, లింగాల విజయ్, పిట్టల రూపవతి, స్వరూప, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్, మార్కెటింగ్ శాఖ సంచాలకులు, సహకార శాఖ రిజిస్ట్రార్ కె. సురేంద్రమోహన్**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించిన కమిషనర్.**




**తొలి సమయం వరంగల్ జూన్ 3**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్,మార్కెటింగ్ శాఖ సంచాలకులు, సహకార శాఖ రిజిస్ట్రార్ కె. సురేంద్రమోహన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ ప్రభాకర్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్షించి సమర్ధ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా రవాణా శాఖ కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరు వైకల్యం బారిన పడకుండా ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఒకే ప్రాంతంలో ఐదు ప్రమాదాలు జరిగితే ఆ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలలో ప్రమాదాలు నివారించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ప్రతిరోజు 70 ప్రమాదాలు 20 మరణాలు సంభవిస్తున్నాయని,దేశంలో మన రాష్ట్రం ఐదో స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు.రోడ్డు భద్రతపై పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.విద్యాసంస్థల్లో ఎన్సిసి వలె రోడ్ సేఫ్టీ క్లబ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో ఏర్పాటు చేయాలని,కొత్తగా నిర్మించదున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో కూడా ఇది తప్పనిసరిగా ఉండేలా చూడాలని రవాణా శాఖ, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మాదిరిగాఎలక్ట్రానిక్ ఎన్ఫోర్స్మెంట్ సిస్టం అమలు చేస్తూ ఏ ఎన్ పి ఆర్ కెమెరాల కొత్త సాఫ్ట్వేర్ ద్వారా వాహన నంబర్ ఆధారంగావాహనం యొక్క పూర్తి వివరాలు సేకరించాలని అన్నారు. ఆటోమేటిక్ టెస్టింగ్ సిస్టం ఏర్పాటుకు వెంటనే భూసేకరించాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు. హైదరాబాదులో ప్రమాదాల నివారణకు నిర్వహించే శిక్షణకు జిల్లా నుండి విద్యా వాలంటీర్లనుపంపాలన్నారు.ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్, టెస్టింగ్ ట్రాకింగ్, వెహికల్ ట్రాకింగ్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాహనాలను ఫిట్నెస్ను ప్రభుత్వం నిర్దేశించిన30 పారామీటర్ తో చెక్ చేయాలన్నారు . ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రతి నెల సమీక్షలు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 70 ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, అందులో 60 జాతీయ రహదారి, 10 ఇతర రోడ్డులు గా గుర్తించి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థుల అవగాహన కల్పించుట జిల్లాలో తొమ్మిది కళాశాలల్లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ క్లబ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.డీసీపీ ప్రభాకర్ మాట్లాడుతూ 246 ఏఎన్ పిఆర్ (ఆటోమేటిక్ నేమ్ ప్లేట్ రికగ్నైజేషన్)కెమెరాలను అమర్చి నిత్యం పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారుప్రమాదాలు జరగకుండా, ట్రాఫిక్కు అంతరాయం,కలగకుండా,పట్టణంలో రహదారికి ఇరువైపులా ఆక్రమణలను తొలగించడం జరుగుతున్నదని అన్నారు.అంతకుముందు రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ను కలెక్టర్ డాక్టర్ సత్య శారద శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సమావేశంలో జిల్లాల రవాణా శాఖ అధికారులు పురుషోత్తం, శోభన్ బాబు, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఎన్హెచ్ఎఐ టీం లీడర్ సంపత్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రముఖులు మరియు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు

**తొలి సమయం వరంగల్ జూన్ 3**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఎంపీ రవిచంద్ర తల్లిదండ్రులు వద్దిరాజు నారాయణ-వెంకటనర్సమ్మల స్మృతివనంలో మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు "హ్యాపీ బర్త్ డే టీహెచ్ఆర్" కేక్ కట్ చేసి ఈ వేడుకలు జరిపారు.ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ నాయకులు, ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి కేక్ కట్ చేసి "హ్యాపీ బర్త్ డే హ్యాపీ బర్త్ డే హరీషన్న హ్యాపీ బర్త్ డే","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"అంటూ నినాదాలు చేశారు.



# వాసం కన్నయ్యకు ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువనేత కుంజ సూర్యరామ్.



**తొలి సమయం కొత్తగూడ జూన్ 3:**

మండలంలోని ఎంచుగూడ కాంగ్రెస్ పార్టీ కుటుంబం చెందిన వాసం కన్నయ్య తండ్రి వాసం సారంగపాణి ఎన్ (పీడీసీ ఏల్ )నాన్న అనారోగ్యంతో మృతిచెందారు వారి స్వగృహంలో ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువనేత కుంజ సూర్యరామ్ ఆయన మాట్లాడుతూ... వాసం కన్నయ్య మరణ వార్త మేము జీర్ణించుకోలేకపోతున్నాము .. పార్టీ కోసం ఎన్నో సేవలు చేశారు అన్నారు వారి సేవలను మరచిపోలేము అన్నారు ఆయన ఆత్మకు శాంతిని చేకూరాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు. మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు. గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హరిత వనాల పెంపకంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జూన్ 3**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం హరిత మహోత్సవం 2025 సంవత్సరాలకు సంబంధించిన జిల్లా పరిది మానిటరింగ్ కమిటీ మీటింగ్ నిర్వహించడమైనది.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డి.ఎఫ్.ఓ అనుజ్ అగర్వాల్పాల్గొని జిల్లా అధికారులతో సమీక్షించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025, 2026 సంవత్సరానికి గాను లక్ష్యాలను సాధింపులపై వివిధ శాఖల జిల్లా అధికారులతో మాట్లాడుతూ వారి వారి శాఖల లక్ష్యాల సాధింపుల పై కార్యాచరణ ప్రణాళికను మూడు రోజుల్లోగా తయారుచేసి నివేదికల సమర్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.హరితవనాల పెంచడం వలన పర్యావరణ సమతుల్యతను కాపాడడం,వానలు వాపస్ వచ్చేలా చేయడం,వాతావరణంలో ప్రాణవాయువును పెంచడం, కోతులకు పక్షులకు ఆహారాన్ని సమకూర్చేలా హరితవనాలను పెంచి జీవకోటికి మనుగడకు మొక్కలు పెంచడం ఎంతో అవసరం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.అంతరించిపోతున్న వృక్ష సంపద వలన మానవ మనుగడకే ప్రమాదమని అది గమనించి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఐదు మొక్కలు పెంచినట్లయితే ప్రాణవాయును మన చుట్టూ ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదాని గుర్తు చేశారు. 2025,2026 సంవత్సరానికి ప్రభుత్వం ఆమోదించిన వివిధ శాఖల వారీగా వన హోత్సవ మొక్కల పెంపకంకి 31,04,272, 25,51,248 లక్ష్యా%శీ% గా నిర్ణయించడం జరిగిందని, ఇట్టి లక్ష్యాల సాధింపులపై జిల్లా అధికారులు వారి వారు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి మూడు రోజుల్లో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నాడు ఈ సందర్భంగా జిల్లా ఫారెస్ట్ అధికారి అనూస్ అగర్వాల్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లు కొన్ని శాఖలు పూర్తి చేయలేదని,ఈ సంవత్సరం వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయవలసిందిగా సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు.మొక్కలు నాటడమే లక్ష్యం కాకుండా వాటిని జియో టాకింగ్ చేసి మొక్కలు నాటిన ఫోటోలు వీడియోలు %వీవతీఱ ాఅఖీజుూాశీతీఖ్శ్రీూాజూాజూ% లో అప్లోడ్ చేస్తూ నిరంతరం పర్యవేక్షణలో మొక్కలను పెంచాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జెడి అగ్రికల్చర్ అనురాధ, డి సి ఓ నిరజతో పాటు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సేనోటూ ప్లాస్టిక్ అని పోస్టర్ రిలీజ్

**పీసీబీ పోస్టరును మంత్రి కొండా సురేఖ విడుదల**

**ఈ మహత్తర ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యవ్వాలని మంత్రి పిలుపు**




**తొలి సమయం వరంగల్ జూన్ 3**

తెలంగాణ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత స్టేట్ గా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని.. పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) పోస్టరును మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2025 సందర్భంగా "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్‌తో పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఈ పోస్టర్లు పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం ల లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. స్థిరమైన పద్ధతులను అవలంభించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం, సరైన వ్యర్థాల నిర్వహణ అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని, వ్యక్తులు పాల్గొనేలా ప్రోత్సహించి ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ సూచించారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో, స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో రాష్ట్రం ప్రభుత్వ నిబద్ధతను మంత్రి నొక్కి చెప్పారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో టీజీ పీసీబీ మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ రవిచంద్ర స్వగ్రామం ఇనుగుర్తిలో

## రాజ్యాంగ నిర్మాత,భారతరత్న అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ



**తొలి సమయం వరంగల్ జూన్ 3**

గ్రామస్తుల కల నెరవేర్చి, సొంతంగా విగ్రహం ఏర్పాటు చేసిన వద్దిరాజు రవిచంద్ర నాయకులు రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలను పరిమితం చేసి,ఆ తర్వాత సమయానంతా గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి,అన్ని వర్గాల సంక్షేమానికి కేటాయిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది.ఇనుగుర్తి,దాని పరిసర గ్రామాలకు చెందిన వేలాదిమంది హర్షధ్వానాలు,జైభీమ్ నినాదాల మధ్య ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్,ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి,లోకసభ సభ్యులు బలరాం నాయక్,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,ఎమ్మెల్యేలు మురళీనాయక్, డాక్టర్ రాంచంద్రనాయక్, బీఆర్ఎస్ నాయకులు, ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఆ తర్వాత జరిగిన సభకు హాజరైన అతిథులపై గ్రామస్తులు,బాలబాలికలు పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు.అతిథులకు ఎంపీ రవిచంద్ర తమ్ముడు వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, మహనీయులు అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు మాత్రమే కాదని, దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన అందరివారని స్పష్టం చేశారు.అంబేద్కర్ లేని రాజ్యాంగాన్ని మనం ఊహించలేమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని,అభ్యున్నతిని ఆకాంక్షించిన గొప్ప సామాజిక విప్లవకారులని కొనియాడారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, ఎస్సీ,ఎస్టీలకు రాజకీయ,విద్యా,ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్స్ అమలవుతున్నాయని ఎంపీ రవిచంద్ర వివరించారు.దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి కోట్లాది మంది జీవితాలలో వెలుగులు ప్రసరింపజేసిన ఆ మహనీయుని విగ్రహాన్ని మనమిప్పుడు ఆవిష్కరించుకోవడం ఆనందదాయకం అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను రెండు మార్లు పెద్దల సభ రాజ్యసభకు పంపారని,ఆయన్ను ఒప్పించి ఇనుగుర్తికి మండల కేంద్రాన్ని తీసుకొచ్చానని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇంతకుముందు ఇది కేసముద్రం మండలంలో ఉండేదని, ఇప్పుడు ఈ రెండింటిని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత తనతో పాటు ఈ వేదికపై ఆసీనులైన నాయకులందరిపై ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి విశేష కృషి సల్పుతున్నారని,కొత్తగా ఏర్పాటైన ఇనుగుర్తిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నానన్నారు.మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు బాల్యంలో ఇనుగుర్తిలోనే చదువుకున్నారని, 1921లో మొట్టమొదటి తెలుగు పత్రిక కూడా ఇక్కడ నుంచే వచ్చిందని,ఈ గ్రామం వాలీబాల్ ఆటకు పేరుగాంచిన విషయం అందరికి తెలిసిందేనని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.ఇంతటి చరిత్ర ఉన్న,ప్రాధాన్యత కలిగిన ఇనుగుర్తిని రాజకీయాలకు అతీతంగా మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుదామన్నారు.పెట్రోలియం,సహజ వాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యుడిగా వివిధ చమురు సంస్థల నుంచి నిధులు తీసుకువచ్చి ఇనుగుర్తి ప్రాథమిక,ఉన్నత పాఠశాల శాలలకు అధునాతన భవనాలను నిర్మించే ప్రయత్నాలు చేస్తుంటే జిల్లా కలెక్టర్ సహకరించడం లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.ఇందుకు సంపూర్ణ సహకారం అందించాలంటూ కలెక్టర్ కు తగు ఆదేశాలివ్వాల్సిందిగా నరేందర్ రెడ్డిని ఎంపీ రవిచంద్ర కోరారు.అదేవిధంగా తహశీల్దార్,ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఇండోర్ స్టేడియం నిర్మాణాలకు,జూనియర్,డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు చేయూతనివ్వాల్సిందిగా నరేందర్ రెడ్డికి ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేశారు.ఇనుగుర్తిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు తాను ప్రయత్నం చేశానని, ఇందుకోసం అవసరమైన ఐదెకరాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఎంపీ రవిచంద్ర పునరుద్ఘాటించారు.ఈ చుట్టుప్రక్కల గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు తప్పకుండా సహకరిస్తానని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.ఈ సందర్భంగా అతిథులను ఎంపీ రవిచంద్ర శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంటా సంజీవరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మర్రి రంగారావు,మాల మహానాడు అధ్యక్షుడు లింగాల రవికుమార్,ఇనుగుర్తి మాజీ సర్పంచ్ రాంమూర్తి,పిల్లి సుధాకర్, సావిత్రమ్మ ,సునీత,నాగరాజు,ఎల్లయ్య,వెంకన్న, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.ఇనుగుర్తిలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు ఎంపీ వద్దిరాజు తన సోదరులు కిషన్, దేవేందర్, వెంకటేశ్వర్లతో కలిసి చేయూతనందించారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

## రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్,మార్కెటింగ్ శాఖ సంచాలకులు,సహకార శాఖ రిజిస్ట్రార్ కె. సురేంద్రమోహన్

**తొలి సమయం వరంగల్ జూన్ 3**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్, మార్కెటింగ్ శాఖ సంచాలకులు, సహకార శాఖ రిజిస్ట్రార్ కె. సురేంద్రమోహన్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సురేంద్రమోహన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి జిల్లాలో సహకార శాఖ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.రైతులకు అన్ని రకాల సేవలు అందించేందుకు ప్రాథమిక సహకార సంఘాలు జిల్లాలో జిల్లాలోని ప్రతి గ్రామం కవర్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. సహకార సంఘాలు వ్యాపార అభివృద్ధికి దృష్టి సారించాలని అన్నారు.ప్రాథమిక సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా జిల్లాలో కొత్త సొసైటీలను, ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ సందర్భంగా ప్రాథమిక సహకార సంఘాలలో కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారాఅందిస్తున్న సేవలు,సొసైటీలో నిర్వహిస్తున్న వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ,జన ఔషధీ కేంద్రాల నిర్వహణ పై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ప్రస్తుతం నిర్వహిస్తున్న 28 సొసైటీలతో పాటు మరో రెండు కొత్త సొసైటీలను ఏర్పాటు చేస్తున్నామని,ప్యాక్స్ ఆధ్వర్యంలో 19 కామన్ సర్వీస్ సెంటర్లు ఎంపిక కాగా అందులో 16 పనిచేస్తున్నాయని, రెండు ప్రాంతాల్లో




జన ఔషధీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.సంచాలకులు సురేంద్రమోహన్మార్కెటింగ్ శాఖ నిర్వహణపై సమీక్షిస్తూ వచ్చే ప్రత్తి సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేసేలా ముందస్తుగా పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. కోల్డ్ స్టోరేజ్ ఈ రేడియేషన్ ఫెసిలిటీస్ ఉండేలా చూసుకోవాలన్నారు ముసలమ్మ కుంటలో ఏర్పాటుచేసిన మామిడి పండ్ల మార్కెట్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా కోపరేటివ్ అధికారి నీరజ,అసిస్టెంట్ రిజిస్ట్రార్ జగన్మోహన్రావు, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సెక్రటరీ జి రెడ్యా తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పులో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే

# కొండా దంపతుల లక్ష్యం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**తొలి సమయం వరంగల్ జూన్ 3**

ఈరోజు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ ఓసి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు.ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న ప్రజలు ఎవరి వద్దకు వెళ్లి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చుని,ఈ సందర్భంగా తెలిపారు.కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే నా లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు.రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి లో తీసుకెళ్తున్నారని గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయలేదని కానీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యంగా వ్యవసాయ, విద్య ,వైద్య రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే నిదర్శనమని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు తెలియజేశారు

## భూభారతి రెవెన్యూ సదస్సులను

# సద్వినియోగం చేసుకోవాలి

### ఐనవోలు మండలం పున్నేలులో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య



**తొలి సమయం వరంగల్ జూన్ 3**

హనుమకొండ : భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేలు గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సును రెవెన్యూ అధికారులు నిర్వహించారు.ఈ సదస్సును వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు.భూభారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు దరఖాస్తు చేస్తున్న తీరును వారు పరిశీలించారు.ఈ సందర్భంగా పలువురు దరఖాస్తుదారులతో ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం లభించిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం జూన్ మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులను గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

తొలి సమయం వరంగల్ జూన్ 3



హనుమకొండ: హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రానికి చెందిన బొల్లెపల్లి మంజుల అనే మహిళ లబ్ధిదారుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సదరు మహిళా లబ్ధిదారు కుటుంబ సభ్యులు, అధికారులు, స్థానికుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇంటి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా నెల రోజుల్లో పూర్తయ్యే విధంగా చూడాలని లబ్ధిదారు కుటుంబ సభ్యులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణ బిల్లులను చెల్లించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలకు సంబంధిత బిల్లు జమ జమ అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్దార్థ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**రేషన్ దుకాణంలో బియ్యం పంపిణీని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఐనవోలులోని రెండో రేషన్ దుకాణం ద్వారా బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. రేషన్ దుకాణానికి ఎన్ని క్వింటాల సన్న బియ్యం వచ్చిందని, ఇప్పటివరకు ఎంత పంపిణీ చేశారని సదరు డీలర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.రేషన్ దుకాణం పరిధిలో ఎన్ని కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, ఆ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ వేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకుని, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. రేషన్ దుకాణానికి వచ్చిన కార్డుదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. బియ్యం రెగ్యులర్ గా తీసుకెళ్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. కార్డుదారుకు బియ్యం తూకం వేసి అందిస్తుండగా కలెక్టర్ పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించాలన్నారు. ఇబ్బందులు లేకుండా బియ్యం పంపిణీ జరగాలని డీలర్ కు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి కొమరయ్య, స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, ఇతర అధికారులు,స్థానికులు పాల్గొన్నారు.

# విజయశాంతికి క్యాబినెట్ లోస్థానం కల్పించాలని రాజనాల శ్రీహరి డిమాండ్

**తొలి సమయం వరంగల్ జూన్ 3**



సోనియా గాంధీకి మరియు రాహుల్ గాంధీకి కేసి వేణుగోపాల్ కి నటరాజన్ కి సీఎం రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డైనమిక్ లేడీ స్టార్ కాంప్రింగ్ విజయశాంతికి క్యాబినెట్లో స్థానం కల్పించాలని.వైయస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో సబితా ఇంద్రారెడ్డికి హెూంమంత్రి ఇవ్వడం జరిగింది. అదే తరహాలో విజయశాంతి బీసీ మహిళ హెూం మంత్రి పదవి ఇవ్వాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్

## జరిగిన పనిపై తనదైన రీతిలో పరిశీలిన

**తొలి సమయం వరంగల్ జూన్ 3**



అతిపెద్ద మురికి మరియు వరద కాలువగా ఉన్న నయిం నగర్ పెద్దమోరి పరివాహక ప్రాంతాన్ని ఈ రోజు ఎమ్మెల్యే నాయిని ఆకస్మికంగా సందర్శించారు.రాజాజీ నగర్ ప్రాంతంలో నిర్మించిన బ్రిడ్జి మరియు నాలా ఇరువైపులా ఉన్న ప్రహరీ నిర్మాణాన్ని,పూడికతీత పనులను పరిశీలించారు.కొన్ని చోట్ల అసంతృప్తిగా ఉన్న పనులపై వెంటనే స్పందించి నాలా పూడికతీత పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.వర్షాకాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాలను నిర్మాణ పనులను పునఃపరిశీలన చేసుకోవాలని సూచించారు.

## నిజాయితీగా పని చేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**తొలి సమయం వరంగల్ జూన్ 3**



నిజాయతీగా పనిచేస్తూ పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురా వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐగా పదోన్నతి పొందిన జనార్దన్, నారాయణ, సీతారాములు సీపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని సీపీ ఎస్ఐలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు

**తొలి సమయం వరంగల్ జూన్ 3**



మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు మంగళవారం రోజున గులాబీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాగా ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్లు మర్రి యాదవ్ రెడ్డి, నాగూర్ల వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు కేసీఆర్ వెన్నంటి నడిచిన నిజమైన, నికార్సైన గులాబీ సైనికుడు హరీష్ ని అన్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కి వెన్నుదన్నుగా నిలుస్తున్న గొప్ప నాయకుడు హరీష్ రావుని కొనియాడారు.భారత రాష్ట్ర సమితి పార్టీ పార్టీ వెన్నెముక, కష్టకాలంలో నిలుస్తూ ప్రజల తరపున పోరాడుతున్న యోధుడు హరీష్ రావుని అన్నారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం,10 ఏండ్ల ప్రభుత్వ పాలనలో నీటి పారుదల, ఆర్థిక మంత్రిగా వారు రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారు. చరిత్రలో నిలిచిపోయే కాళేశ్వర ప్రాజెక్టు సాకారంలో కేసీఆర్తో పాటు హరీష్ శ్రమ, కృషి మరువలేనిదని అన్నారు.హరీష్ రావు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు.బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు, ముఖ్యమంత్రిగా తిరిగి కేసీఆర్ని చేయడంలో హరీష్ రావు నాయకత్వాన్ని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. అనంతరం గులాబీ శ్రేణులు మిఠాయిలు పంచుకున్నారు.పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, ఉడతల సారంగపాణి, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, సీనియర్ నాయకులు భరత్ కుమార్ రెడ్డి,నయీమొద్దీన్, నార్లగిరి రమేష్,సల్వాజి రవీందర్ రావు,బుద్దె వెంకన్న, దూలం వెంకన్న, విజయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు ఖలీల్, కోటిలింగం, కనకరాజు, నాయకులు గబ్బెట శ్రీనివాస్, ఇస్మాయిల్, తస్లిమా, సంపతి రఘు, పెద్ది రాజు,యువరాజ్, రాజ్ కుమార్, రుద్రోజు సంపత్,దేవమ్మ, శ్రీజా నాయక్,దశరథం,సర్దార్, విద్యార్థి నాయకులు అరూరి రంజిత్, పబ్బోజు శ్రీకాంత్ చారి, బైరపాక ప్రశాంత్, వీరస్వామి,పస్తం అనిల్ కుమార్,మంద సృజన్,తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన సోమల్లు ఉద్యోగం అతని రెండవ కొడుక్కు ఇవ్వాలి

### ఎమ్మార్వో కు వినతిపత్రం



**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 3:** వీఆర్ఏ ఉద్యోగం చేస్తూ మరణించిన సోమల్లు రెండవ కుమారునికి అట్టి ఉద్యోగాన్ని ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తొర్రూర్ పట్టణ కేంద్రం ఎమ్మార్వో కార్యాలయం లో హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు ఎమ్మార్వో శ్రీనివాస్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ.. వెలికట్టె గ్రామానికి చెందిన ఖమ్మం పాటి సోమల్లు మరణం తరువాత అతని కుమారుడైన రాంబాబుకు ఉద్యోగాన్ని ఇవ్వాలని, వంశపారపర్యంగా వస్తున్న వీఆర్ఏ పోస్టును తిరిగి వారి రెండో కుమారుడైన రాంబాబుకే ఇవ్వాలని వారి కుటుంబ సభ్యులు ఇష్టపూర్తిగా ఒప్పుకున్న డాక్యుమెంట్స్, సర్టిఫికెట్ తండ్రి డెత్ సర్టిఫికెట్,సర్వీస్ సర్టిఫికెట్ అన్ని జిరాక్సు లను కార్యాలయంలోఅందజేశారు, ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల రమేష్, మహబూబాబాద్ జిల్లా సోషల్ సర్వీస్ గార వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు,

# ఇందిరమ్మ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇండ్లు

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

### ఐనవోలులో అభివృద్ధి సంక్షేమ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం



**తొలి సమయం వరంగల్ జూన్ 3**

హనుమకొండ ఇందిరమ్మ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.
మంగళవారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల ఆవరణలో వర్ధన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనను గెలిపించిన వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలకు అందించేందుకు ఎల్లప్పుడు కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దని,ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఆలోచన రోటి కపడా, మకాన్ అని, నిరుపేదలకు వాటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామాలు లేవని, ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. 60 వేల పైగా ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం తమదని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఇందిరమ్మ కమిటీలను వేసి అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇండ్లు నిర్మించుకునే నిరుపేదలకు సహకారం అందించాలని కోరారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు మహిళా సంఘాల ద్వారా అప్పు ఇప్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.లబ్ధిదారుల్లో ఎవరికైనా బ్యాంకు ఖాతాలు లేనట్లయితే తన సొంత ఖర్చులతో బ్యాంకు ఖాతాను తీసి ఇచ్చే విధంగా తోడ్పాటున అందిస్తానని పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల చెందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలనుకుంటున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అభినందనలు తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఐనవోలు మండలంలోని వివిధ గ్రామాల్లో చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 336 మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు రెండు రోజుల్లో ఇండ్ల నిర్మాణాలకు ముగ్గు పోసుకోవాలన్నారు. ఇచ్చిన ప్లాన్ ప్రకారం ఇండ్లు కట్టుకోవాలన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో ఇండ్లు నిర్మాణం అప్పుచేసి కట్టుకుంటే ఇబ్బందులు పడతారని, ప్రభుత్వం సూచించిన విధంగా 400 స్క్వేర్ ఫీట్ల నుండి 600 వరకు ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఇండ్లు నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులు హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి సలహాలు తీసుకోవాలన్నారు. ఇల్లు నిర్మాణ ప్రతి దశలో బిల్లులు వస్తాయన్నారు. ప్రతి మండలంలో మహిళా సమాఖ్యల ద్వారా అప్పుగా 50 వేలు, లక్ష రూపాయల వరకు అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఇండ్లు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా టెస్కాబ్ ఛైర్మన్ రవీందర్ రావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిరుపేదలు ప్రభుత్వం ఇచ్చే ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే,కలెక్టర్ చేతుల మీదుగా జరగడం సంతోషంగా ఉందన్నారు.అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం పారదర్శకంగా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని, ఒకే దఫాలో రెండు లక్షల రైతుల రుణ మాఫీ చేశారని అన్నారు. రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసాతో పెట్టుబడి సాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న దేశంలోని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు.మహిళలు, యువతకు ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు**

కట్కూరి సుజాత కొండపర్తి తమకు రేకుల ఇల్లు మాత్రమే ఉందని, వర్షం వస్తే అనేక ఇబ్బందులు పడతామని ,ఇల్లు కట్టుకునే ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న తమకు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకునే విధంగా మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ధన్యవాదాలు. ఇల్లు వచ్చినందుకు సంతోషంగా ఉందివిమల ,వనమాల కనిపర్తినిరుపేద కుటుంబం, మా బిడ్డలు చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేదు. నా బిడ్డ పరిస్థితి తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు నా బిడ్డ చదువుకు సహకారం అందిస్తున్నారు, ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు సంతోషంగా ఉంది. ప్రభుత్వానికి రుణపడి ఉంటాను, ప్రభుత్వానికి ధన్యవాదాలు.సమావేశము అనంతరం మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అధికారుల చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా పలు గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో విద్యాలత, గృహ నిర్మాణ శాఖ డి ఈ సిద్ధార్థ నాయక్, స్థానిక తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, ఇతర అధికారులు, వివిధ గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల

### పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు.

**తొలి సమయం వరంగల్ జూన్ 3**

ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూకాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, మా ప్రభుత్వం రాష్ట్రంలోని పేద వర్గాలకు అండగా ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ డానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా తదితర పథకాలతో రైతన్నలనుఆదుకుంటుందన్నారు.పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు



దొమ్మటి సాంబయ్య ,జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక రోడ్లన్నీ పూర్తి చేస్తున్నాం

### వర్షాకాలంలో ప్రధాన అంతర్గత రోడ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి

### 53,54 వ డివిజన్ లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని



**తొలి సమయం వరంగల్ జూన్ 3**

100 రోజుల ప్రణాళికలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపు నియోజకవర్గంలో సమస్యాత్మకమైన రోడ్లను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి ఉంచామని,వర్షాకాలంలో ప్రధాన అంతర్గత రోడ్ల పనులను త్వరగతిన చేపడుతున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు మంగళవారం రోజున 53 వ డివిజన్ విజయ గణపతి కాలనీ,మహాత్మా నగర్,హన్మంత రావు నగర్ లలో రూ.85 లక్షలతో మరియు 54 వ డివిజన్ సగర కాలనీలో రూ.33 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి అశ్విని తానాజీ వాకడేతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన 16 నెలల తదితర పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు .పరకాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య ,జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# వీళ్ళు కమ్యూనిస్టు ఉద్యోగులు (కేరీరిస్టులు)

- భూతల స్వర్గం సోవియేట్ యూనియన్ బూచిగా చూపేడుతూ కమ్యూనిస్ట్ పార్టీల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు అయ్యారు
- పార్టీ పదవులకే విలువ ఉన్న రోజుల నుండి పీడిత జనం ఓట్లతో గెలిచి ఎమ్మెల్యే ఎంపీ స్టిక్కర్స్ తో ఊరే గుతున్న కేరీర్, బ్రతుకు దెరువు కమ్యూనిస్టులు కమ్యూనిస్టు పార్టీల్లో సముద్రంలా పెరిగారు, పెరికెడు త్యాగధనులు ఉండి మాత్రం ఏమి చేయగలరు
- ఏ కమ్యూనిస్ట్ పార్టీ మంచిదని చెప్పలేను కాని అన్ని కమ్యూనిస్టు పార్టీల్లో మంచి కమ్యూనిస్టులు ఉన్నారు వాళ్లంతా ఏదో ఒక రోజు అనివార్యంగా ఒక్క తాటి పైకి రాక తప్పని పరిస్థితులు భారత దేశంలో మళ్ళీ వస్తాయి,
- రియల్ ఎస్టేట్, షేర్ మార్కెట్ మాయలో పడి చెడిపోయినవాళ్ళు, ఇప్పుడు కమ్యూనిస్ట్ పార్టీ జెండాలకు దిశానిర్దేశం చేసే వాళ్ళు తిరిగి ఆడాప్ట్ అవుతారంటే అనుమానమే...
- అట్లాంటి కమ్యూనిస్టుల నుండి ఇలాంటి కమ్యూనిస్టు లా! అనే రోజులు వచ్చాయి
- ఎకానమిస్ట్ డి. పాపారావు విశ్లేషణ నుండి సేకరణ

ఒకప్పటి కమ్యూనిస్టులు వారి త్యాగాలు, వారి నిబద్ధత,చారిత్రక ఘట్టాలు విన్నప్పుడు రోమాంచితంగా ఉంటది. అప్పటి కమ్యూనిస్టులకు ఇప్పటి కమ్యూనిస్టులకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. పుచ్చలపెల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు లాంటి ఓ 20మంది ఈనేలపై నడయాడారు,వ్యక్తి గత జీవితాలు త్యజించారు. ప్రాణాలు పణంగా పెట్టారు, సిద్ధాంతానికి కట్టుబడి అప్పటి భూస్వామ్య, పెట్టుబడిదారి విధానానికి ఎదురొడ్డారు.ఎర్ర జెండా నుండి ఎమ్మెల్యే ఎంపీ లుగా పీడితజనం ఓట్లతో గెలిచారు. పార్టీ పదవులకే విలువ ఉన్న రోజులనుండి మాజీ ఎమ్మెల్యే ఎంపీ స్టిక్కర్స్ తో సరిపెట్టుకున్న స్థితికి నెట్టి వేసుకున్నస్థితిలో ఉన్నారు..అప్పటి ఘనమైన కమ్యూనిస్టులుగా, త్యాగ ధనులు గా చెప్పుకో బడుతున్న వారసులు ఇప్పుడు పెట్టుబడి దారులుగా రియల్, షేర్ మార్కెట్ రంగాలలో అగ్రజులుగా కూడా ఉన్నారు కమ్యూనిస్టుల చరిత్రల్లోకి వెళితే తాతలు నేతులు తాగారు అన్నట్లు గానే ఉంటుంది"



వి, అయోధ్య రామయ్య
ఎడిటర్ :
వాస్తవమే గమ్యం!గమనం!!



నిజమైన కమ్యూనిస్టుల ను మ్యూజియం లోనే చూసుకోవలిసిన పరిస్థితులు ఉన్నాయి,అంతరించి పోతున్న జంతువులు, పక్షులను అరుదైనవిగా మ్యూజియం లో చూపించిన విదంగా దేశంలోనే నిబద్దత కలిగిన కమ్యూనిస్టులను సూక్ష్మదర్శిని తో వెతుక్కోవాల్సిన పరిస్థితులు తారస పడ్డాయి,అప్పుడు ఉన్న పరిస్థితి ఫ్యూడల్ వ్యవస్థ, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ, యజమాని, కార్మికులు, ఉద్యోగులు, శ్రమ దోపిడీ స్పష్టంగా ఉన్న రోజులు అవి, ఆరోజుల్లో కమ్యూనిస్టులకు, నాయకులకు ఆదరణ ఉన్నది, భౌతిక పరిస్థితులు కూడా కమ్యూనిస్టులకు దోహద పడ్డాయి, తెలంగాణ సాయుద పోరాటం లో 4000వేల మంది అమరులు అయ్యారు, వారి పిల్లలను వారి వారి కుటుంబాలు, రక్తసంబంధికులు సాకి, చదువులు నేర్పారు, ఖర్చులు తక్కువగా ఉండేది, అమరుల పిల్లలు అనాదలు కాలేదు, అప్పటి నాయకులు పోరాటం లో కన్న పిల్లలను వదిలేసి వెళ్లినా ఆ పిల్లలకు ఆదరణ ఉండేది, అయితే కమ్యూనిస్టు పార్టీల్లో కులం ప్రభావం ఉండాడానికి ప్రాధాన కారణం ఒకటి రెండు కులాలు మాత్రమే నాయకులుగా ఎదిగారు. త్యాగాలు చేసారు. అయితే వారి వారి కార్యాచరణ, అంకితభావంతో ఎదిగినప్పటికీ,సద్దాంతిక పరస్పర వ్యతిరేక రంగాల్లో వారి వారసులు రియల్ రంగాల్లో, షేర్ మార్కెట్ రంగాల్లో పెట్టుబడి దారులుగా కనపడుతుందడం అవకాశం వాద దృక్పథాన్ని తెలియజేస్తుంది, కాలం తెచ్చిన మార్పు ఏదైతేనేమి ఇప్పుడు కమ్యూనిస్టు పార్టీల్లో చనిపోయిన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఆ పిల్లలు కాని కుటుంబాల పై కమ్యూనిస్ట్ నాయకులకు బాధ్యత లేకుండా పోయింది కార్యకర్తలకు భరోసా లేదు.

కెరీర్ లేదా ఉద్యోగంలా భావిస్తూ కమ్యూనిస్టు నాయకులు కొనసాగుతున్నారు.వ్యక్తిగత ఆస్తులు, వ్యాపారాలకు కమ్యూనిస్ట్ పార్టీలను ఉపయోగించు కుంటున్నారు.అదేక్రమం లో బూర్జువా పార్టీలుగా పిలుబడుతున్న తెలుగు దేశం పార్టీ ఎన్ టీ ఆర్ ట్రస్టు పేరున కార్యకర్తలు చనిపోతే వారి కుటుంబాలు పిల్లలకు ఓ భరోసా నింపే కార్యక్రమానికి తెర తీసింది, కొనసాగుతోంది వై ఎస్ ఆర్ పార్టీ కూడా ఆ సంస్కృతిని కొనసాగిస్తుందని తెలుస్తోంది.. అందుకు భిన్నంగా కమ్యూనిస్ట్ పార్టీల్లో కుబేరులుగా తయారు అయినవాళ్ళు జనాన్ని ఉపయోగించుకుని మాజీ ప్రజా ప్రతినిధులుగా ఎంజాయ్ చేస్తున్నారు. పీడిత జనాన్ని వాడుకొని చనిపోతే జోహార్లు అర్పించి కంటి తుడుపు ఉపన్యాసాలు దాంచేసి వదిలేస్తున్నారు అందుకే కమ్యూనిస్ట్ పార్టీలకన్నా బూర్జువా పార్టీలనే ఆశ్రస్తున్నారు ఆ పార్టీలలోనే మనుగడను వెతుక్కుంటున్నారు అందుకు కమ్యూనిస్ట్ పార్టీల స్వీయతప్పిదంగా భావించాలిసి ఉంటోంది

1980 వరకు పోరాటల ప్రాతి పాదికన కొనసాగిన కమ్యూనిస్టు పార్టీల్లో 1990దశకంలో వచ్చిన ఆర్థిక సంస్కరణలు మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టుగా అయ్యింది, కమ్యూనిస్టు పార్టీలోని నాయకులు అనేక వ్యాపార వ్యాపకాల్లోకి జారీ పోయారు.

చెప్పే మాటలకు చేతలకు పొంతన లేకుంటా పోయింది దానికి శాస్త్రియత తో కూడిన కారణాలు లేక పోలేదు, ప్రజల్లో సోవియేట్ యూనియన్ ను బూతలస్వర్గంగా చూపేడుతూ ప్రజల్లో పడిగట్టు ఉపన్యాసాలు దంచుతూ పదవులు అనుభవిస్తూ, పార్లమెంట్ విధానంలో కూరుకు పోయారు,ఇదే క్రమం లో సోవియేట్ యూనియన్ పతనం అయ్యింది. ఇంకేముంది మన పని అయిపొయింది అనే భావన లో పడ్డారు. కమ్యూనిస్ట్ పార్టీ ని చుక్కాని లేని నావను చేసారు, ఎవరి ఇష్టాను సారంగా వారు ఉపయోగించుకుంటున్నారు అధ్యయనం,కనుమరుగు చేసారు నాయకులకు మార్క్సిజం లేని నిజం సోషలిజం పై అవగాహన ఉండదు, సోవియేట్ యూనియన్ పతనం అయినంత మాత్రాన దేశంలో కమ్యూనిస్ట్ పతనం అవ్వద్దా! ఈ కమ్యూనిస్టులకు మర్క్స ఇజం లేనినిజం పై ప్రాధమిక అవగాహన లేదు, అధ్యయనం వదిలేసారు,

రానున్న రోజుల్లో ఆర్థిక సంక్షేభం వస్తుంది, పెట్టుబడి దేశాల్లో ఉద్యోగకల్పన తగ్గిపోతోంది, ఆర్టీపీషియల్ ఇంటెలిజెన్సీ వలన నిరుద్యోగం పెరుగుతుంది. దేశంలో యజమాని, కార్మిక, ఉద్యోగుల మధ్యలో శ్రమ దోపిడీ జరుగుద్ది, సమసమాజం లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీల్లో పునర్వ్యవస్థీకరణ జరుగుతోంది..కాని అన్ని కమ్యూనిస్ట్ పార్టీల్లోని త్యాగధనులు ఒక్క తాటి పైకి రావాలి అనివార్యంగా వస్తారు, అయితే ఇప్పుడు ఉన్న కమ్యూనిస్ట్ నాయకులు ఆ పరిస్థితులకు అనుకూలంగా ఆడప్ట్ అవుతారు అని నేను భావించను... రియల్ రంగం, షేర్ మార్కెట్ మాయ కమ్యూనిస్టులను నైతిక పతనం చేసింది,శ్రమ దోపిడీ అనేది ఎక్కడ కనపడకుండా, మధ్యతరగతి కుటుంబాల్లో అద్భుతాలు చూపించ గలిగిందో నెక్స్ట కధనం లో వివరంగా....


---

### పదవి విరమణ ఆత్మీయ అభినందన

## సభలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

**తొలి సమయం వరంగల్ జూన్ 3**

ఈరోజు మడికొండలోని సత్యసాయి గార్డెన్ లో రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ ఓ ఎస్ డి నార్ల సుమంత్ తండ్రి గారైన శ్రీమతి సుబ్రహ్మణ్యేశ్వర రావు-సుగుణ పదవి విరమణ ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంలో అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ మరియు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సుదీర్ఘకాలంTGNPDCL సేవలందించి ADE/OP/KAZIPET గా పదవి విరమణ చేసిన సుబ్రహ్మణ్యేశ్వర రావు సుగుణకి మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. నార్ల సుబ్రహ్మణ్యేశ్వర రావు మొదట హెల్పర్ గా విధులలో చేరి పట్టుదలతో ముందుకు సాగి అంచలంచలుగా ఎదుగుతూ TGNPDCL సేవలు అందించారు అన్ని మంత్రి సురేఖ తెలిపారు.



---

### రైతు వేదికలో వరి విత్తనాలను పంపిణీ చేసిన

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూన్ 3**

పెద్దవంగర మండలంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అందిస్తున్న ఫౌండేషన్ వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి రైతులకు విత్తనాలను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..రైతుల అభ్యున్నతికే రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కోసం ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల ఫౌండేషన్ వరి విత్తనాలు రైతులకు ఉచితంగా అందించడం ద్వారా భవిష్యత్తులో అధిక దిగుబడి సాధించేందుకు ఇది దోహదపడుతుంది అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనల ద్వారా అభివృద్ధి చేసిన ఈ విత్తనాలు, కేవలం పంట దిగుబడిని పెంచడమే కాకుండా, రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.మన పాలకుర్తి నియోజకవర్గం రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి మద్దతు అవసరమైనా, అందించేందుకు నేను ప్రతిస్పందిస్తాను. రైతు సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యం. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్య రైతుల బలోపేతానికి ఉద్దేశించిందే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి, రైతు సమాఖ్య నాయకులు, పార్టీ ముఖ్యనాయకులు, అనేక మంది రైతులు పాల్గొన్నారు. విత్తనాల పంపిణీ అనంతరం, అధికారులు విత్తనాల వాడక విధానం మరియు పంటల నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు.

### తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో

### నూతన వాహనాలను ప్రారంభించిన

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం తొర్రూరు జూన్ 3**



తొర్రూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నూతన వాహనాలను పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. తొర్రూరు పట్టణం శుభ్రంగా, అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు మున్సిపల్ వాహనాల కొత్త సదుపాయం ఎంతో అవసరం. ప్రభుత్వ సహకారంతో మున్సిపల్ కార్యాలయానికి అందిన ఈ వాహనాలు ౨ ప్రత్యేకించి కచ్రా వాహనాలు, వాటర్ ట్యాంకర్లు, ఇతర ఉపయుక్త వాహనాలుపట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించేందుకు తోడ్పడతాయి. పట్టణంలోని పారిశుద్ధ్య పరిరక్షణ, డ్రైనేజ్ నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో ఇవి కీలక పాత్ర పోషించనున్నాయి. ప్రజలకు మెరుగైన సేవలందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మున్సిపల్ వ్యవస్థను శక్తివంతం చేస్తోంది. అలాగే, మున్సిపల్ సిబ్బంది సమర్థంగా పనిచేస్తే పట్టణ వాతావరణం శుభ్రంగా, ఆరోగ్యంగా మారుతుంది. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా సహకరించాలని నేను కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో కమిషనర్, స్థానిక ప్రజాప్రతినిధులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు..

## మావోయిస్టుల డంప్ స్వాధీనం

**చర్ల, జూన్ 3** తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ కాంకేర్ లో 2025 మే 30న నక్సలైట్ల గస్తీ, శోధన సమయంలో పోలీసు బలగాలు పెద్ద విజయాన్ని సాధించాయి. పోలీస్ స్టేషన్ కోయలీబెడ ప్రాంతం పరిధిలోని టేకాపానీ గ్రామ అడవిలో డిఆర్జి/జిల్లా దళం, 30/40 వ బిఎస్ఎఫ్ సంయుక్త నక్సల్ పెట్రోలింగ్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నపుడు , బిజిఎల్ సెల్ పేలుడు పదార్థాలు, నక్సల్ యూనిఫాంలు వైద్య వస్తువులు రోజువారీ ఉపయోగ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. భద్రతా దళాలకు హాని కలిగించాలనే లక్ష్యంతో దీనిని టెకాపాని, బద్గావ్ గ్రామాల మధ్య ఉన్న అడవిలో మావోయిస్టులు పడేశారు. భద్రతా విధుల్లో నిమగ్నమైన భద్రతా దళాలకు ప్రాణ, ఆస్తి నష్టం కలిగించే లక్ష్యంతో కోయలీబెడ నుండి తడోకి మధ్య నిర్మాణంలో ఉన్న రహదారిలో బి. జి. ఎల్, మందులు మరియు ఇతర రోజువారీ వినియోగ వస్తువుల వంటి ప్రాణాంతక పేలుడు పదార్థాలను మావోయిస్టులు దాచిపెట్టారు.